
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మద్దా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 351 | శుక్రవారం 14 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-





# అభివృద్ధికి మార్గం పెట్టుబడులు

పరిశ్రమల కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్

సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా దేశాల నుంచి సదస్సుకు రావడం సంతోషం

వేగంగా అనుమతులిస్తాం... అవసరమైన మేరకు భూములిస్తాం

సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలి ప్లీనరీలో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం**

పరిశ్రమల ఏర్పాటు కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉంచామని, మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పని చేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివద్ధికి మార్గమని స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం నిర్వహించిన ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే - మిగతా3లో










## “టైగర్ అభీ జిందా హై”

- తిరుగులేని విజయంతో విమర్శకుల నోళ్లు మూయించిన నితీశ్ కుమార్
- బీహార్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ ఘన విజయం దిశగా పయనం
- “టైగర్ అభి జిందా హై” నినాదాన్ని నిజం చేసిన ఫలితాల సరళి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజల పట్టం

## ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీ

### సీఐఐ భాగస్వామ్య సదస్సులో గవర్నర్ అబ్దుల్ నజీర్



**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, విశాఖపట్నం, నవంబర్ 14):**
ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సులో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వరుసగా 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరైన ఈ సదస్సు ప్రపంచ వాణిజ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నాను అని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు.

## సంపద సృష్టిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యం



**విశాఖపట్నం**

సంపద సృష్టిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. విశాఖలో శుక్రవారం ప్రారంభమైన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోంది. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, - మిగతా3లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

నవీన్ యాదవ్ గెలుపును అధికారికంగా ప్రకటించిన ఈసీ...

24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

నోటాకు ఓటు వేసిన 924 మంది ఓటర్లు



## మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి నిదర్శనం



బీహార్ ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ స్పందన

ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

మోదీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఇది సంకేతమన్న సత్యకుమార్

**అమరావతి**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళుతుండటంపై ఆంధ్రప్రదేశ్ నుంచి స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ కూటమికి అభినందనలు తెలుపుతూ, ఇది ప్రధాని మోదీ నాయకత్వానికి లభించిన మద్దతుగా అభివర్ణించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ... బీహార్ ప్రజలు ప్రధాని - మిగతా3లో

## నాపై దుష్ప్రచారం చేసి గెలవాలనుకున్నారు

గతంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదని, ప్రజలకు ఆ విషయం చెప్పుకోలేక తమపై దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో గెలవాలని చూసిందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ప్రజలందరూ తమ ఓటుతో బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాలను తిప్పికొట్టారని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓట్లు వేశారని ఆయన అన్నారు. ఈరోజుతో ఎన్నికలు ముగిశాయని, మనమందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన ఆధిక్యాన్ని నిరూపించుకుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నవీన్ యాదవ్ కు 98,988 ఓట్లు రాగా... బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇండిపెంటెంట్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారిలో బేర బాలకిషన్ కు అత్యధికంగా 175 ఓట్లు వచ్చాయి. నోటాకు 924 మంది ఓటు వేశారు.

## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

**నిజామాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. 25 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగరవేశారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. "జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు.

# తెరుచుకున్న డాక్‌యార్డ్ బ్రిడ్జి



**విశాఖపట్టణం :** విశాఖపట్నం ఇండస్ట్రియల్ ఏరియా వాసులకు శుభవార్త. 15 నెలల తర్వాత డాక్‌యార్డ్ బ్రిడ్జి తెరుచుకుంది. భారీ వాహనాలు మినహా అన్ని వాహనాలకు అనుమతి లభించింది. దీనితో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించే ఇబ్బందులు తొలగిపోయాయి. రూ.30 కోట్లతో నిర్మించిన ఈ వంతెన, సముద్రంపై 330 మీటర్ల పొడవుతో, ప్రత్యేక పెయింట్లతో సురక్షితంగా ఉంది. ఇటీవల బ్రిడ్జిపై ట్రయల్ రన్ కూడా నిర్వహించారు.. అనంతరం వాహనాలను అనుమతిస్తున్నారు.విశాఖపట్నంలో ఇండస్ట్రియల్ ఏరియా వాసులకు శుభవార్త. వంతెన నిర్మాణం కారణంగా 15 నెలలుగా మూసివేసిన మార్గం ఇవాళ తెరుచుకుంది. డాక్‌యార్డ్ బ్రిడ్జిపై పోర్టు అధికారులు అన్ని రకాల వాహనాలకు (భారీ వాహనాలు మినహా) అనుమతి ఇచ్చారు. ఈ వంతెన మూసివేత వల్ల పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం వల్ల సమయం, డబ్బు వృధా అయ్యేవి. ఇప్పుడు రహదారి తెరుచుకోవడంతో ఈ సమస్యలు తొలగిపోనున్నాయి. అయితే భారీ వాహనాలకు మాత్రం అనుమతి లేదు. మిగిలిన అన్ని రకాల వాహనాలు ఈ మార్గాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల స్థానిక ప్రజల ప్రయాణం సులభతరం అవుతుంది.సుమారు 15 నెలల పాటు ఈ రోడ్డు మూసివేయగా.. వంతెన నిర్మాణ పనులు పూర్తవడంతోనే దీనిని తిరిగి ప్రారంభించారు. నేవల్ డాక్‌యార్డ్ వంతెనపై మంగళవారం రాత్రి 9.30 గంటల నుంచి ద్విచక్ర వాహనాలు, కార్ల రాకపోకలను ప్రయోగాత్మకంగా అనుమతించారు. ఈ వంతెన మరమ్మతుల కారణంగా గత ఏడాది ఆగస్టు 1 నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఇది గాజువాక, సింధియా, పారిశ్రామిక ప్రాంతాలతో పాటు నగరానికి అనుసంధానమయ్యే ముఖ్యమైన మార్గం. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తాయి. వంతెన ప్రారంభోత్సవం పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ప్రారంభమైంది. ఈ బ్రిడ్జిని పనుల్ని విశాఖపట్నం పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు.. ఈ క్రమంలో బ్రిడ్జిపై లోడ్ టెస్ట్ ప్రక్రియను మూడు రోజుల పాటూ నిర్వహించారు. అనంతరం పెయింటింగ్ పనులు పూర్తి చేసి మంగళవారం రాత్రి ట్రయల్ రన్ నిర్వహించి బుధవారం అందుబాటులోకి తెచ్చారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో ప్రయాణాలకు అనుమతిస్తున్నారు. ఆగస్టు 1, 2024న వంతెనను మూసివేశారు. ఈ వంతెన నిర్మాణం కోసం ఆగస్టు 1, 2024 నుంచి పనులు మొదలయ్యాయి. తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా, అనుకోని అడ్డంకుల వల్ల ఆలస్యం జరిగింది. ఈ ప్రాజెక్టుకు రూ.30 కోట్ల ఖర్చు అయింది. గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ అనే సంస్థ ఈ నిర్మాణాన్ని పూర్తి చేసింది. వంతెన ప్రారంభానికి ముందు, ఈ నెల 10, 11 తేదీలలో నిపుణులు వంతెనపై లోడింగ్ ట్రయల్ రన్ నిర్వహించారు. వంతెన పటిష్టంగా ఉందని నిర్ధారించుకు న్నాకే, ప్రారంభానికి అనుమతి ఇచ్చారు. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా, పోర్టు అధికారులు బుధవారం వంతెనను ప్రజల వినియోగం కోసం తెరుస్తున్నట్లు అధికారికంగా తెలిపారు.సముద్రంపై నిర్మించిన వంతెన 330 మీటర్ల పొడవు, 10.5 మీటర్ల వెడల్పుతో ఉంది. ఈ వంతెన నిర్మాణంలో ఎలక్ట్రో మాగ్నిటెక్ బేరింగులను ఉపయోగిం చారు. ఇవి ఈ బ్రిడ్జి మరింత బలంగా, సురక్షితంగా ఉండేలా చేస్తాయి. ఈ బ్రిడ్జి సముద్రం పైన ఉండటం వల్ల, గాలిలో ఉండే ఉప్పు కణాల ప్రభావం వంతెన నిర్మాణ సామగ్రిపై పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే, విదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేకమైన పెయింట్లను ఇనుముకు వేశారు. రాత్రి వేళల్లో వాహనాలు, ప్రజలు సులభంగా ప్రయాణించడానికి వీలుగా వంతెనపై 15 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో చీకటి పడినా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.అంతేకాకుండా, ప్రజలు నడుచుకుంటూ వెళ్లడానికి వీలుగా ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌ను నిర్మించారు. ఈ ఫుట్‌పాత్ కిందనే విద్యుత్ కేబుల్స్ వేయడానికి అవసరమైన ట్రాక్‌లను కూడా సిద్ధం చేశారు. ఈ బ్రిడ్జి పై నుంచి ఇండస్ట్రియల్ ఏరియా ప్రజలు ఎస్ఆర్ కంపెనీ మీదుగా కాన్వెంట్ వంతెనకు వెళ్లొచ్చు. అయితే వాహనాలు తిరిగి వచ్చేటప్పుడు జ్ఞానాపురం దాటిన అనంతరం రామ్మూర్తిపంతులు పేట మీదుగా డాక్‌యార్డు క్వార్టర్స్ మార్గంలో బ్రిడ్జిపైకి వస్తారు. అక్కడి నుంచి ఇండస్ట్రియల్ ఏరియాకు చేరుకోవచ్చు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో దాదాపు ఆరు కిలోమీటర్ల దూరం కూడా తగ్గనుంది.

# మారనున్న కాకినాడ దిశ



**కాకినాడ :** కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఉప్పాడ సమీపంలో రూ.44 వేల కోట్లతో గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ఇది పర్యావరణ హితంగా, పునరుత్పాదక ఇంధనంతో నడుస్తుంది. ఈ ప్రాజెక్టుతో 3 వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రభుత్వం భూమి, విద్యుత్, నీటి సరఫరాలో రాయితీలు మంజూరు చేసింది. పరిశ్రమకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు కొనసాగుతు న్నాయి.. ఆయా జిల్లాల వారీగా పరిశ్రమలు క్యూ కడుతున్నా యి. తాజాగా కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థకు చెందిన ఏఎంజీ మెటల్ అండ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేయబోతోంది. ఈ కొత్త పరిశ్రమ ఉప్పాడకు సమీపంలో రాబోతోంది. గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమను సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. దీని కోసం రూ.44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇది గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ. అల్యూమిని యంను తయారుచేసే ఈ పరిశ్రమ పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండేలా రూపొందిస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను కొనుగోలు చేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం రాయితీలు మంజూరు చేసింది. ఈ విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిశ్రమ రెండు దశల్లో పూర్తికానుంది.. ఈ పరిశ్రమ ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎం గ్రీన్ కంపెనీ, నెదర్లాండ్స్‌కు చెందిన ఏఎంజీ మెటల్ భాగస్వామ్యంతో, రూ.10,050 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ అల్యూమినియం తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయనుంది. ఏఎం గ్రీన్ కంపెనీ ఏడాదికి రెండు మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టుకు ఇటీవల రాయితీలు కూడా మంజూరు అయ్యాయి. గ్రీన్ అమ్మోనియా అంటే పర్యావరణానికి హాని చేయని పద్ధతుల్లో తయారుచేసే అమ్మోనియా. ఇక ఏఎంజీ మెటల్, నెదర్లాండ్స్ కంపెనీ భాగస్వామ్యంతో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు.ఈ పరిశ్రమ పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్‌తోనే నడుస్తుంది. దీనివల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ పరిశ్రమల ఏర్పాటు కోసం ఏఎం గ్రీన్ కంపెనీ ఇప్పటికే నేమాం వద్ద మూతపడిన స్పెక్ట్రం పవర్ జనరేషన్ కంపెనీకి చెందిన సుమారు 800 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఇప్పుడు అందులోనే ఈ కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుల విస్తరణకు అదనంగా మరో 250 ఎకరాల భూమి అవసరమని భావించి, దాని కోసం ప్రభుత్వాన్ని కోరింది.గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 250 ఎకరాల భూమిని మార్కెట్ ధరకు అందిస్తోంది. గ్రీన్ కారిడార్ ద్వారా 2000-2,500 మెగావాట్ల విద్యుత్ కనెక్షన్, రోజుకు 1.75 కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని సంబంధిత శాఖలు సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు మంజూరు చేయాలి. అలాగే ఈ పరిశ్రమకు విద్యుత్ డ్యూటీ, మూలధన పెట్టుబడిపై రాయితీలు ఇవ్వాలి. నీటి సరఫరా ఛార్జీలను తగ్గించాలి. స్టాంపు డ్యూటీ నుంచి మినహాయింపుతో పాటు ఇతర ప్రోత్సాహకాలను కూడా అందించాల్సి ఉంటుంది.

## టీడీపీకి వైసీపీ కోవర్టుల టెన్షన్

**కడప :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో ఆ పార్టీ హవా నడిచింది. జనసేనతో పాటు బిజెపితో పొత్తు చాలా రకాలుగా కలిసి వచ్చింది. రాయలసీమలోనూ తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. కడప లాంటి జిల్లాలో సైతం టిడిపి హవా స్పష్టంగా కనిపించడం విశేషం. రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఈసారి చెక్ పెడుతూ టిడిపి సత్తా చాటింది. కానీ ఈ అరుదైన అవకాశాన్ని కొనసాగించే ఛాన్స్ చేజారిపోయినట్టు కనిపిస్తోంది. టిడిపిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు లు అధికమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు, తరువాత చేరిన వారితో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. అలా చేరిన వైసీపీ నేతలపై ఎక్కువగా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలానే కొనసాగితే మాత్రం తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఇబ్బందికరమే.ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ సీట్లకు గాను ఏడింట తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. అయితే రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి తట్టుకుని గెలవడం ఆశామాషి కాదు. 2014లో ఇక్కడ తెలుగుదేశం పార్టీ కేవలం ఒక్క స్థానంలో మాత్రమే విజయం సాధించింది. 2019లో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. అటువంటి చోట 2024 ఎన్నికలు వచ్చేసరికి సీన్ మారిపోయింది. 10 సీట్లకు గాను ఏడు చోట్ల విజయం సాధించింది. అయితే ఆ పట్టు నిలుపుకునేందుకు టిడిపి ప్రయత్నిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన చాలామంది నేతల తీరుతో పరిస్థితి చేయి జారిపోతోంది. చాలామంది నేతల అవినీతి రోజురోజుకు పెరుగుతోంది.

## అభివృద్ధికి మార్గం పెట్టుబడులు




-మొదటిపేజీ తరువాయి

అభివద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన నగరం. సుందరమైన బీచ్‌లు, కొండలు, ప్రకతి వనరులు ఉన్న ప్రాంతం. అత్యంత సురక్షిత నగరంగా ఇటీవలే రేటింగ్ కూడా విశాఖకు వచ్చింది. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన నగరం. సుందరమైన బీచ్‌లు, కొండలు, ప్రకతి వనరులు ఉన్న ప్రాంతం ఇది. అత్యంత సురక్షిత నగరంగా ఇటీవలే రేటింగ్ కూడా విశాఖకు వచ్చింది. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా దేశంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఐటీ కంపెనీలను భారతీయులే నడిపిస్తున్నారు. డ్రోన్, ఎలక్ట్రానిక్, ఏరోస్పేస్, స్పేస్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. ఏపీలో త్వరలోనే క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను కూడా ఉత్పత్తి చేసేలా ప్రయత్నం చేస్తున్నాం. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తున్నాను. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేస్తున్నాను. కేవలం 17 నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. 20 లక్ష ఉద్యోగాలు కూడా దక్కుతాయి. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీ పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు.

## సంపద సృష్టిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యం



-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. ఇ%-%గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయి. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అని అందరికీ పిలుపునిస్తున్నాను. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివద్ధి సాధించాలనేది భారత్ నినాదం అని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

## మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి నిదర్శనం

-మొదటిపేజీ తరువాయి



నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై మరోసారి తమ విశ్వాసాన్ని చాటారని అన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలనకే ప్రజలు పట్టం కట్టారని, ఈ అపూర్వ తీర్పు దేశం ఎలాంటి పాలన కోరుకుంటోందో స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు, మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ ఫలితాలు దేశ రాజకీయ గతిని సూచిస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు బలమైన మద్దతు ప్రకటించారని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే బీహార్‌లోనూ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేశారని ఆయన గుర్తుచేశారు.

# చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి

- గ్రంథాలయ వారోత్సవాలు-బాలల దినోత్సవం సందర్భంగా పరిటాల సునీత
- చెన్నేకొత్తపల్లిలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు-బాలల దినోత్సవం








**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 14:** నేటి పిల్లలే.. రేపటి రోజు మన దేశానికి భవిష్యత్తుగా మారుతారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిన్నారులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాల విశిష్టత గురించి చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిల్లల్ని ఆప్యాయంగా పలుకరిస్తూ.. వారి చదువుల గురించి ఆరా తీశారు. అలాగే కుటుంబ పరిస్థితుల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ప్రతి గ్రామంలోనూ గుడిలాగా బడి, గ్రంథాలయాలు ఉండాలన్నారు. గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని ఎలా పెంపొందించుకోవాలో చిన్నారులకు ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. నేటి నుంచి ఈనెల 20వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కర్నీ భాగస్వామ్యం చేయాలన్నారు. ఇప్పటికే 25లక్షల రూపాయల నిధులతో చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయ భవనాన్ని నిర్మించామన్నారు. ఇంకా అవసరమైన వసతులను సమకూరుస్తామని.. ప్రతి మండలంలోనూ గ్రంథాలయం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు బాల్యం అనేది ఒక వరమని.. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఆటపాటలు, వారి బాల్యాన్ని సంతృప్తిగా చూడటం కూడా అంతే ముఖ్యమన్నారు. కుటుంబంలో పరిస్థితులు ఎలా ఉన్నా.. పిల్లలు బయటకు వస్తే ఎంతో ఆహ్లాదంగా గడుపుతారన్నారు. పసి వయసులో వారికి ఎలాంటి బాధలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే.. దేశానికి వారు భవిష్యత్ అవుతారని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు...

## 19 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్

- : అన్ని ఏర్పాట్లు చేపట్టాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 14 :** ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ను షెడ్యూల్ కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఈనెల 19వ తేదీన నగరంలోని కలెక్టరేట్ నుంచి పీఎస్కే మ్యూజియం వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించాలని, ఈనెల 20వ తేదీన పిఎస్కే మ్యూజియంలో కాయిన్స్ అండ్ స్టాంప్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. 21వ తేదీన పద్య పటన పోటీలు, 22వ తేదీన వ్యాసరచనతో పోస్టర్ తయారీ, 23వ తేదీన మినియేచర్ ఆర్ట్ క్రాఫ్ట్, 24వ తేదీన జిల్లా సంప్రదాయ వంటకాలను అనంతపురం పిఎస్కే మ్యూజియంలో, 25వ తేదీన కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేసి వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ను విజయవంతం చేయాలని ఆదేశించారు. గైడ్స్ ఏర్పాటు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎటర్నల్ అనంత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

- ఈ సమావేశంలో ఆర్కియాలజీ ఏడి స్వామి నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ పద్మనాభరెడ్డి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఇంటాక్ మెంబర్లు జూటూరు షరీఫ్ రియాజుద్దీన్, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, డిస్కవరి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో విమాన శిఖర గ్రామోత్సవం

- ధ్వజస్తంభానికి పంచగవ్యాది, క్షీరాభి, జలాధివాస పూజలు
- జలాధివాసానికి శోభాయాత్రం నిర్వహించిన మహిళా భక్తులు



**అంకుశం న్యూ విజయవాడ నవంబర్ 14 :** విజయవాడ నగరంలోనినున్నలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న నూతన విమాన శిఖర శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా రెండో రోజైన శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో విమాన శిఖర గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో విమాన శిఖారాన్ని ఉంచి అశేష భక్తజనంతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పోలవరం కాల్వ కట్టపై వేంచేసిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం నుంచి బయలుదేరిన గ్రామోత్సవంలో గ్రామంలోని పురవీధులలో ఊరేగి తిరిగి ఆలయానికి చేరుకుంది. కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా చివరి రోజైన శనివారం శ్రీమాన్ నల్లూరి జగదీష్ కుమార్, శ్రీమాన్ రొంపిచర్ల హనుమంతాచార్యుల ఆధ్వర్యంలో ర్త్విక్కుల బృందం నూతన విమాన శిలా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇదిలావుండగా, విమాన శిఖరం, ధ్వజస్తంభానికి శుక్రవారం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత భక్తులతో పుణ్యాహవచనం, కుంభారాధన, నిత్య హోమం, నవగ్రహ హోమం, అష్టకలశస్థాపన పూజలు చేశారు. అంతకుముందు ధ్వజస్తంభానికి జలాధివాసం నిర్వహించేందుకు స్థానికి కోటకట్ట సెంటర్ నుంచి ఆలయం వరకు మహిళా భక్తులు బిందెలతో శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం విమాన శిఖరం, ధ్వజస్తంభానికి ధ్వజస్తంభానికి పంచగవ్యాది, క్షీరాభి, జలాధివాస పూజలు చేశారు. ఇదిలావుండగా, చివరి రోజైన శనివారం ప్రత్యేక పూజలనంతరం ఉదయం 11.29 గంటలకు విమాన శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. అనంతరం సుమారు ఏడెనిమిది వేల మందికి అన్నసంతర్పణ ఉంటుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్బంగా వారి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ వ్యవస్థ సృష్టికర్త శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి నివాళులర్పించి, 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కర పత్రాలను ఆవిష్కరించి,గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమం లో రంగంపేట కూటమి నాయకులు, రంగంపేట గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా అనపర్తి DCCB బ్యాంకు వారి సౌజన్యంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

- బాలుర ఉన్నత పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** అనపర్తి మండలం కేంద్రంలో శ్రీరామారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్ ఇయర్ 2025" లో భాగంగా అనపర్తి డి.సి.సి.బి.బ్యాంకు వారి సౌజన్యంతో, సహకారం ఆర్థిక అక్షరాస్యత గ్రామీణ అభివృద్ధి" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 నల్లమిల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ..పిల్లలు ఇప్పటినుండి ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని బ్యాంకుల యొక్క పనితీరు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పులగం వెంకటరెడ్డి మాట్లాడుతూ..భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జీవిత విశేషాలను,పిల్లలపట్ల ఆయనకు గల ప్రేమను, స్వాతంత్ర్య అనంతరం దేశ ఆర్థిక పరిస్థితులను ఆయన వివరించారు. బ్యాంక్ మేనేజర్ శ్రీ టి.వీరబాబు మాట్లాడుతూ.. బ్యాంకుల రుణాల వల్ల కుటుంబ ఉన్నతి,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకుల పనితీరు, వస్తు,గృహ,వ్యాపార రుణాల గురించి వివరించారు. అనంతరం వ్యాసరచనలో ఎన్ మంజూష, టి.చిట్టి రత్నం, కె.కార్తీగా వరుసగా ప్రధమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందుకున్నారు.పాల్గొన్న ప్రతి విద్యార్థికి డిసిసిబి బ్యాంకు వారి సౌజన్యంతో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయబడ్డాయి. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ శ్రీమతి మల్లిడి పార్వతి, ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకొస్తాం

- సీఐఐ సదస్సులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, విశాఖపట్నం, నవంబర్ 14):** ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకువస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి : కె రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం ప్రారంభమైన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి విజనరీ లీడర్ల నేతత్వంలో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయి. కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయి. ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తాం అని వెల్లడించారు.

## అయ్యప్పలకు "పవిత్ర"మైన వస్త్రదానం.

... 51 మందికి రెండు జతలు చొప్పున... అయ్యప్ప దుస్తులు మాలలు పంపిణీ.



**గోరంట్ల నవంబర్ 14 సీమ వార్త:** కార్తీక మాసంలో పవిత్రమైన అయ్యప్ప దీక్ష చేయదలచిన వారికి అయ్యప్ప భక్తులు పురుషోత్తం, పవిత్ర దంపతులు వారి కుమారుడు నాగార్జున లు నూతన దీక్ష ప్రారంభించే ఆయప్పలకు నూతన వస్త్ర దానం చేసి తమ భక్తి భావాన్ని, సేవాభావాన్ని చాటుకున్నారు ఆ దంపతులు. ఈ సందర్భంగా శుక్రవారం చంద్రశేఖర్ థియేటర్ వద్ద ప్రధాన రహదారిలో గల తమ సొంత పూల దుకాణం వద్ద గురుస్వామి తిప్పన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అనంతరం అయ్యప్పలకు రెండు చేతుల బట్టలు, రెండు జతలను మాలలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు పురుషోత్తం, పవిత్ర లు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీక్షను చేపడుతున్న అయ్యప్పల కోసం తమ వంతు బాధ్యతగా వస్త్రధానానికి ముందుకొచ్చేమని అలాగే తిప్పన్న గురుస్వామి సన్నిధానంలో రోజువారీగా జరిగే అన్నదానాన కార్యక్రమాలకు రూ, 6116 లు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి తిప్పన్న, డ్రైవర్ గుడిసె నాగరాజు, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.కోటి విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 14:** విజయవాడకు చెందిన శ్రీ మోనిష్ వెంకట సత్య ప్రకాష్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు

## మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** పీరారామచంద్రపురంలో అనపర్తి మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి గృహప్రవేశ ఆహ్వానానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల కార్తీక వన సమారాధన లో పాల్గొన్న అధ్యాపక బృందం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** జిబిఆర్ డిగ్రీ కళాశాల అనపర్తి విద్యార్థులు కార్తీక మాసం సందర్భంగా స్థానిక దశరథ రామారెడ్డి గారి తోటలో ఉసిరి చెట్టు కింద వన సమారాధన ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు కల్చరల్ ప్రోగ్రామ్లు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు కూడా సంతోషంగా వివిధ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డివిఆర్ఏ పాపిరెడ్డి కె హరినాథ్ రెడ్డి ఎం ఉమా వెంకటరెడ్డి జి జగన్నాథ్ రెడ్డి స్కూల్ డీన్, హరిప్రసాద్ మరియు హెచ్ఎంలు ఇన్చార్జులు జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి ఎన్ పి అబ్బాయి రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేద్దాం... పార్టీ పటిష్టత కు కృషి చేద్దాం-ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** పార్టీ బలోపేతానికి కలిసి కట్టు గా కృషి చేసి టిడిపి పటిష్టత కు పనిచేద్దామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. టిడిపి సంస్థాగత ఎన్నికల్లో నూతనంగా ఎంపికైన అభ్యర్థులు కలసికట్టుగా పనిచేసి పార్టీ ప్రతిష్టతను పెంపొందించాలని అన్నారు. శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాయవరం, కపిలేశ్వరపురం మండలాలకు సంబంధించి మండల, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి వివిధ కమిటీల సభ్యులు అందరితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ జయంతి వేడుకలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 14:** భారత దేశం ప్రగతి కోసం పాటుబడిన తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జీ జయంతి సందర్బంగా ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి ఆధ్వర్యంలో నెహ్రూజీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వనిత వాణి, మునిస్వామి నాయుడు, కె. మల్లికార్జున, అరుణ, శాంతి, వనిత, పెద్దన్న,ప్రభాకర, తదితరులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య సాయి శతజయంతి

# ఉత్సవాల ఏర్పాట్లపై సంసిద్ధంగా ఉన్నాం:

**– జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, నవంబరు 14:** శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను భవ్యంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తిలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఐఅండ్ పిఆర్ తో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.
ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించిన కలెక్టర్ శుక్రవారం ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ను కలెక్టర్ సందర్శించి స్టేషన్ లోపల, వెలుపల ఏర్పాట్లను పరిశీలించారు. రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తికి రావడానికి ఉచిత బస్సులు ఏర్పాటు, అక్కడి ప్రదేశంలో వాహనాలు, కార్లు, బస్సుల పార్కింగ్, త్రాగు నీటి వసతి, ఉచిత వైద్య శిబిరం తదితరాలను పరిశీలించి, ఇంకనూ తీసుకోవాల్సిన చర్యలపై తమ సూచనలు జారీ చేశారు. ఎయిర్పోర్టు నుంచి ప్రశాంతి నిలయం వరకు రహదారి ఇరువైపులా పరిసరాలను



పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దాటాక శిల్పారామంకు వెళ్లే దారిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్



సందర్శించి... విధులలో ఉన్న సిబ్బంది నిర్వహిస్తున్న పనిని పరిశీలించి, తగు సూచనలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఆర్టీసీ, మున్సిపల్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ విధుల

# నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్
- అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబరు 13:** పుట్టపర్తి లో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధుల నిర్వహణపై సిబ్బంది అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేయమన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధుల నిర్వహణపై గురువారం పుట్టపర్తి లోని గణేష్ సర్కిల్ వద్ద వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ కంట్రోల్ రూమ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం... ప్రజా భద్రతను మరింత మెరుగుపరచడం మరియు యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి భక్తి అనుభవాన్ని అందించడం




అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24-7 ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్లో సీసీటీవీ ఫీడ్ మరియు డ్రోన్ సహాయంతో సేకరించిన సమాచారాన్ని ఆధారంగా గుర్తించిన సమస్యలను తగిన ప్రతిస్పందన బృందాలకు (భద్రత, వైద్య, తదితర) స్వయంచాలకంగా బదిలీ చేయడం, కమ్యూనికేషన్ను క్రమబద్ధీకరించడం, సత్వర మరియు సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు. మొత్తం 176 సీసీటీవీ కెమెరాలు మరియు 8 డ్రోన్లను ఏర్పాటు చేస్తున్నారని, సుమారు 100 మంది సిబ్బందితో మూడు షిఫ్టులుగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ మరియు ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, డీఎఫ్ఓ చక్రపాణి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇళ్ల పట్టాలిస్తాం

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా
- చెన్నేకొత్తపల్లి ప్రజా దర్బార్ లో సమస్యల వెల్లువ
- డ్వాక్రా మహిళల సొమ్ము కాజేసిన వ్యక్తి నుంచి డబ్బు రాబట్టాలన్న సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 14:** రాప్తాడు నియోజకవర్గం లో నిరుపేదలైన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలి ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని పేదవారికి అండగా ఉంటామని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారుప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి విజ్ఞప్తికి పరిష్కారం చూపిస్తామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో ఎక్కువగా భూ సమస్యలు, పింఛన్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, కనకదాస విగ్రహ ప్రతిష్టకోసం, గీతా మందిరం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తులు వచ్చాయి. ప్రజల నుంచి విజ్ఞప్తులు తీసుకుంటూ.. వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఇందులో ముఖ్యంగా చెన్నేకొత్తపల్లి మండలం ప్రసన్నాయపేటకు




చెందిన కృష్ణారెడ్డి మహిళా సంఘాలను మోసం చేసి 33లక్షలు కాజేసిన సంఘటన మీద ఫిర్యాదు అందింది. మహిళా సంఘాల సభ్యులు కన్నీరు పెట్టుకుంటూ తమ సమస్యను చెప్పుకున్నారు. మహిళలు ఎంతో కష్టపడి రుణాలు చెల్లించేందుకు డబ్బు ఇస్తే.. ఇలా బ్యాంక్ కు చెల్లించకుండా కృష్ణారెడ్డి అనే వ్యక్తి.. మోసం చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణారెడ్డి ఎక్కడున్న వెంటనే అరెస్ట్ చేయాలని.. మహిళలకు ఇవ్వాల్సిన డబ్బును రికవరీ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. మరోవైపు మండలంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని.. ఆన్ లైన్ లో యజమానికి తెలియకుండా ఎలా పేర్లు మారుస్తారని నిలదీశారు. అర్హత ఉన్న వ్యక్తి అర్జీని రెవెన్యూ అధికారులు



పరిశీలించి న్యాయం చేయాలన్నారు. పింఛన్లు, ఇంటి పట్టాలు త్వరలోనే అందజేస్తామన్నారు. మండల కేంద్రంలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు, గీతా మందరం నిర్మాణానికి స్థలం మంజూరు చేస్తామన్నారు. నరసింగరాయుని పల్లి గ్రామం నుంచి ఓబులంపల్లి మెయిన్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడుతామన్నారు. బసంపల్లి వెళ్లేదారిలో మట్టి రోడ్డు నిర్మాణం అలాగే గ్రామంలో స్మశాన వాటికకు స్థలం మంజూరు చేస్తామన్నారు. ఇక్కడ వచ్చిన ప్రతి అర్జీకి నిర్దిష్ట సమయంలోనే పరిష్కారం చూపించాలన్నారు. ఒక వేళ సమస్య పరిష్కారం కాకపోతే.. అందుకు గల కారణాలు కూడా తెలియజేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు..

# సీనియర్లకు పార్టీ గుర్తించి పదవులు ఇస్తుంది

- కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ కమిటీ నాయకులు పనిచేయాలి
- కార్యకర్తలే పార్టీకి ఆదినాయకత్వం

**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం నవంబర్ 14:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పార్టీ కోసం పని చేసిన సీనియర్ నాయకులు ప్రతి సీనియర్ కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని వారికి ఏ కష్టం వచ్చిన అర్ధరాత్రి కూడా తలుపులు తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు ప్రజావేదిక నందు నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామ కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జుల చేత ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ గారు, టీడీపీ సీనియర్ నాయకుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా



లోకేష్ దేశాలు తిరిగి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఎక్కడా కూడా కార్యకర్తలను విస్మరించకుండా వారికి తగిన న్యాయం చేస్తున్నారన్నారు..తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ వెంటే ఉన్న నాయకులకు తగిన గౌరవం ఇవ్వడమే కాకుండా వారికి నామినేటెడ్ పదవులు, పార్టీలో సమున్నత పదవులు కూడా త్వరలోనే రాబోతున్నాయని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరి పూర్తి డేటా ఆదినాయకుడి దగ్గర



ఉందన్నారు..పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరు ఎలాంటి బేషజాలకు పోకుండా ప్రతి కార్యకర్తను కలసి కూటమి ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేసి మరో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారినే కొనసాగించాలనే లక్ష్యంతో పనిచేయాలన్నారు.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మంచి నడవడికతో ఉండాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు..

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధన లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** ది గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో ఘనంగా కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేత తులసి శ్రీనివాస్ (ఎంపీపీ), మేడపాటి తాతారెడ్డి (గొల్లల మామిడాడ గ్రామ వైయస్ఆర్సీపీ కన్వీనర్), నల్లమిల్లి విజయ రెడ్డి(వైయస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి), తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనపర్తి నియోజకవర్గంలో రైతులపై భారాల దండయాత్ర....

- ప్రభుత్వ స్పందన ఎక్కడ?-మాజీ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి
- పెట్టుబడులు భారీగా పెరగడంతో రైతులు ఆందోళన
- తుఫాన్ ప్రభావంతో దిగుబడులు తీవ్రంగా తగ్గుదల
- కూలీల కొరత - రోజుకు 1200 ఇచ్చినా దొరకట్లేదు
- రాబోయే రోజుల్లో యంత్రాల రేట్లు మరింత పెరుగుతాయని రైతులు ఆవేదన
- గతంలో జగన్ ప్రభుత్వంలో నిర్ణయించిన యంత్రాల రేట్లపై రైతులు కొనుగోలు
- కోత ఖర్చులు ఎకరాకు 9,000-10,000 వరకుపెరిగినఖర్చు
- ఎకరాకు 23-25 బస్తాలకే సీఎంఆర్ కొనుగోలు పరిమితి
- మిగిలిన బస్తాల ధాన్యాన్ని 1350-1450 కే మిల్లులకు అమ్మక తప్పని రైతుల పరిస్థితి
- కౌలు రైతులు 95% - పాస్బుక్ లేక యూరియా అందక ఇబ్బందులు
- నష్టపరిహారం పై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదని విమర్శ
- తెలంగాణలో ఎకరానికి ?10,000 ప్రకటించగా.. మన రాష్ట్రంలో ఇంకా స్పష్టత లేదు అని ఆవేదన
- ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం కట్టకపోవడంతో రైతులకు రక్షణ లేకపోవడంపై ఆగ్రహం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 14:** అనపర్తి నియోజకవర్గంలోని రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనపర్తి - సావరం పరిసర ప్రాంతాల్లో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడికి వెళ్ళినా పెట్టుబడులు పెరిగి, ఆదాయం తగ్గిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. తాజాగా, తుఫాన్ ప్రభావంతో పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరా పంట కోతకు ?9,000 నుండి ?10,000 వరకు ఖర్చవుతున్నదని, కూలీలకు రోజుకు ?1,200 ఇచ్చినా కూడా పనికి రావట్లేదని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మిషన్ రేట్లు కూడా పెరిగిపోతాయనే భయాందోళనలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

గతంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో యంత్రాల రేట్లు ఫిక్స్ చేసి, దానికంటే ఎక్కువ తీసుకునే పరిస్థితే ఉండేది కాదు. ఇప్పుడు ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో రేట్లు అదుపు తప్పాయి అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి ప్రాంతంలో 95 శాతం మంది కౌలు రైతులేనని, వీరికి పాస్బుక్లు లేకపోవడంతో యూరియా పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆగ్రహం చేశారు. ప్రభుత్వం ఎక్కడికక్కడే యూరియా ఉందని చెబుతోంది. కానీ రైతులు పాస్బుక్ తీసుకురావాలని అంటున్నారు. కౌలు రైతులకు పాస్బుక్ ఎక్కడి నుంచి వస్తుంది?" అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో కూడా సమస్యలు పెరిగిపోయాయి. సీఎంఆర్ ద్వారా ఒక్కో ఎకరాకు 23-25 బస్తాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, మిగతా ధాన్యాన్ని మిల్లులకు 1,350-1,450 మధ్య రైతులు మిల్లులకు అమ్ముకోవాల్సి వస్తోందాని తెలిపారు. 1,450 కి అమ్ముకుని రైతులకు ఏం గిట్టుబాటు వస్తుంది? వడ్డీకి తీసుకున్న పెట్టుబడులు ఎలా చెల్లించాలి?" అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు ఏమయ్యాయి? ఆయన అనుచరుడే జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్. స్థానిక ఎమ్మెల్యే మిల్లరులతో కుమ్మక్కై రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ శాసనసభ్యులు మండిపడ్డారు.

మరోవైపు నష్టపరిహారం విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో ఎకరానికి 10,000 నష్టపరిహారం ప్రకటించారు. కానీ ఇక్కడ ఎంత ఇస్తారో ఇప్పటి వరుకు స్పష్టత ఇవ్వలేదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాగే, ఇన్సూరెన్స్ విషయంలో కూడా రైతులు ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో జగన్ ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ఇన్సూరెన్స్ మొత్తం ప్రభుత్వం చెల్లించేది. ఇప్పుడు ప్రభుత్వం కూడా కట్టట్లేదు, రైతులు కట్టే పరిస్థితిల్లో లేరు. కాబట్టి, ఇన్సూరెన్స్ రాదు" అని చెప్తున్నారని తెలిపారు.

ఎకరానికి కనీసం 15,000- 20,000 నష్టపరిహారం ఇస్తే రైతులు గట్టెక్కుతారు. లేకపోతే రాబోయే రోజుల్లో కౌలు రైతులు వ్యవసాయం చేయడానికి ముందుకు రారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని స్పష్టత ఇవ్వాలి అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

## కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సీసీలో నమోదు కార్యక్రమం.!

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 14:** ధర్మవరం పట్టణం లోని స్థానిక కె.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మవరం నందు శుక్రవారం మొదటి సంవత్సరం అధ్యయన డిగ్రీ విద్యార్థులకు ఎన్.సి.సి. శారీరక పరీక్ష- 6-ఆంధ్ర ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్, మోనిష్ సుబ్బ ఆదేశాల మేరకు అధికారి ఎస్.ఎమ్. బల్బీర్ సింగ్, పి ఐ సిబ్బంది మునీంద్ర దత్తా మరియు సుబేదార్ కైలాష్ బ్యాంకర్ పర్యవేక్షణలో జరిగింది.కళాశాలలో విద్యార్థిని మరియు విద్యార్థులు ఉన్నారు. కావున ఫిజికల్ టెస్ట్ అమ్మాయిలకు లెఫ్టినెంట్ ఎస్. పావని, అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ జరిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతు, ఇది ఒక గొప్ప అవకాశం. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇది ఒక గొప్ప అవకాశం, ఇది వారిని మంచి జట్టు సమిష్టికృషి, సమయ నిర్వహణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలకు సిద్ధం చేస్తుంది.



## మనదేశం తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ అందరికీ ఆదర్శం!

**ధర్మవరం కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్**

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 14:** ఆధ్వర్యంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించడం ..జరిగింది. ఈ సందర్భంగా తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ.. మనదేశం తొలి ప్రధాని. దేశంలో నీటిపారుదల ప్రాజెక్టుల రూపకర్త.. సాధకుడు..



మననాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు కూడా ఆయన కాలంలోనివే నన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనిది ఈ దేశం వున్నంతకాలం నెహ్రూ వుంటారు. ఆయన చిరంజీవి. అన్నారు. ఈకార్యక్రమంలో లో ఏపీ ఎమ్మార్పియస్ వ్యవస్థపక అధ్యక్షులు కేశగాళ్ల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గణేష్, అనిల్, వెంకటేష్, రామాంజినేయులు, యుగంధర్ మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు